మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    ఎడిటర్ : నంద కిషోర్    సంపుటి : 07    సంచిక : 355    బుధవారం 14 - 05 - 2025    పేజీలు: 8    వెల: 4

## కార్మికులను బానిసలుగా మార్చే కార్మిక కోడ్లను రద్దు చేయాలి




3లో..








## ఆ ప్రార్థన మందిరాల కూల్చివేతను

# నిలిపివేయండి

- తొలగింపు ప్రతిపాదన అంశంపై అధికారులతో చర్చించిన సీఎం
- మతాలకు చెందిన వారి అభిప్రాయలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దు
- ప్రార్థన మందిరాల పట్ల సంయమనం పాటించాలి
- సీఎం చంద్రబాబు సంచలన ఆదేశాలు

మన గళం, న్యూఢిల్లీ : ఢిల్లీలోని ఏపీ భవన్ స్థలంలో ప్రార్థన మందిరాల కూల్చివేతను నిలిపివేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఢిల్లీ ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు, ప్రార్థనా మందిరం తొలగింపు ప్రతిపాదన అంశంపై అధికారులతో చర్చించిన సీఎం చంద్రబాబు.. ఆయా మతాలకు చెందిన వారి అభిప్రాయలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించారు. ప్రార్థన మందిరాల పట్ల సంయమనం పాటించాలన్న చంద్రబాబు.. ప్రజల మనోభావాలు దెబ్బతినే చర్యలుతీసుకోవద్దని సూచించారు. అయితే.. సీఎం చంద్రబాబు నాయుడు సూచనతో ఆక్రమణల తొలగింపు ఆగిపోయింది.

రాష్ట్ర విభజనలో భాగంగా ఏపీ భవన్ స్థలాన్ని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు పంచుకున్నాయి. ఈ ప్రాంతంలో కొత్త భవనం నిర్మించేందుకు అవసరమైన చర్యలను ఏపీ యంత్రాంగం చేపట్టింది. ఏపీ భవన్ ప్రాంగణంలో 0.37 ఎకరాల్లో పలు ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు తేల్చారు. అక్రమాల తొలగింపునకు గత నెల నుంచి

2లో..

## భారత్ తీవ్రంగా దాడి చేసింది



### ఒప్పుకున్న పాకిస్థాన్ డిప్యూటీ పీఎం

మన గళం, న్యూఢిల్లీ : భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వం, అక్కడి రాజకీయ నాయకుల నుంచి పరస్పర విరుద్ధమైన ప్రకటనలు వెలువడుతున్నాయి. ఒకవైపు తమకేమీ నష్టం జరగలేదని, విజయం తమదేనని పాక్ ప్రధాని వంటి ఉన్నత

2లో..



## ఇంజినీరింగ్ అర్హతతో ఆర్మీ కొలువు

- బీటెక్‌తో సైన్యంలోకి... టీజీసీ దరఖాస్తుల ఆహ్వానం

మన గళం డెస్క్ : ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసిన లేదా ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న ప్రతిభావంతులైన యువకులకు భారత సైన్యంలో చేరి దేశానికి సేవచేసే సువర్ణావకాశం వచ్చింది. ఇండియన్ ఆర్మీ, ప్రతిష్మాత్మక టెక్నికల్

2లో..



## గెస్ట్ లెక్చరర్లకు భారీగా జీతాలు పెంపు

### మంత్రి నారా లోకేష్ చొరవతో నిర్ణయం

మన గళం, అమరావతి : రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్‌లకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఏపీలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు జీతాలు పెంచుతున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా రాష్ట్ర

2లో..

## ఎంఎస్ఎంఈ పార్కులతో ఏపీ ఆర్థిక అభివృద్ధి



మన గళం, కాకినాడ: సీఎం చంద్రబాబు భవిష్యత్తు తరాల కోసం ఆలోచించే నాయకుడని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇవాళ(మంగళవారం) కాకినాడ జిల్లా పెద్దాపురంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. పెద్దాపురంలో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీయల్ పార్క్‌ను మంత్రి

2లో..



## వంశీని ఆసుపత్రికి తరలించిన పోలీసులు

మన గళం, విజయవాడ : గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో కీలక సాక్షి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని మంగళవారం పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యక కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా తనకు అనారోగ్యంగా ఉందని కోర్టుకు వల్లభనేని వంశీ తెలియజేశారు. తాను మాట్లాడేందుకు ఊపిరి తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని కోర్టుకు ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో వల్లభనేని వంశీని ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్య చికిత్స అందించాలని పోలీసులను

2లో..

## కల్తీ మద్యం తాగి 14 మంది మృతి



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పంజాబ్‌లోని అమృతసర్ జిల్లాలో తీవ్ర విషాదం వెలుగులోకి వచ్చింది. కల్తీ మద్యం తాగి 14 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది అస్వస్థతకు

2లో..



## తెలంగాణలో ఉరుములు, మెరుపులతో వర్షాలు

మన గళం, హైదరాబాద్ : ఉత్తర దక్షిణ ద్రోణితో పాటు ఉపరితల చక్రవాక ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. క్యుములోనింబస్ మేఘాల కారణంగా పగటి పూట ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతు ండగా, సాయంత్రం వేళల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని తెలిపింది. రానున్న నాలుగు రోజుల పాటు

2లో..

# పరిశ్రమలకు రెడ్ కార్పెట్

- రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి
- ప్రతి సంస్థకు ఒక నోడల్ అధికారి : మంత్రి నారా లోకేశ్ వినూత్న నిర్ణయం



మన గళం, అమరావతి : రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. నూతన పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్న సంస్థలకు సత్వర అనుమతులు, పూర్తిస్థాయి సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రూ.91,839 కోట్ల పెట్టుబడితో, 1,41,407 ఉద్యోగాలను కల్పించేందుకు సుమారు 91 దిగ్గజ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఆ కంపెనీలకు అవసరమైన చేయూత అందించడంపై ఇవాళ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు

2లో..

## అదంపూర్ ఎయిర్‌బేస్‌కు మోదీ



మన గళం, న్యూఢిల్లీ : 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులు, వారికి ఆశ్రయం కల్పించిన పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పిన తర్వాత,

2లో..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



## భారత్ తీవ్రంగా దాడి చేసింది

మొదటిపేజీ తరువాయి

స్థాయి నేతలు ప్రకటిస్తుండగా, మరోవైపు క్షేత్రస్థాయి వాస్తవాలు క్రమంగా బయటకు వస్తున్నాయి. తాజాగా, పాకిస్థాన్ ఉప ప్రధాని చేసిన వ్యాఖ్యలు ఈ అంశంలో కొత్త చర్చకు దారితీశాయి. భారతదేశంతో జరిగిన ఇటీవలి ఘర్షణల నేపథ్యంలో పాకిస్థాన్‌లోని తమ 11 వైమానిక స్థావరాలపై భారత్ పెద్ద ఎత్తున క్షిపణి దాడులు చేసిందని ఆ దేశ ఉప ప్రధాని ఇషాక్ దార్ అంగీకరించారు. ఈ దాడుల్లో పాకిస్థాన్ విమానాలు కూడా దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు. అయితే, పాకిస్థాన్‌కు చెందిన ఒక జెట్‌ను భారత్ కూల్చివేసినట్లు స్పష్టమైన ఆధారాలున్నప్పటికీ, తమ జెట్ స్వల్పంగా మాత్రమే దెబ్బతిన్నట్లు ఇషాక్ దార్ పేర్కొన్నారు. భారత పైలట్లు ఎవరూ తమ అదుపులో లేరని కూడా ఆయన స్పష్టం చేశారు. గతంలో, ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్ విజయం సాధించిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. అంతేకాకుండా, పాకిస్థాన్ వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, మాజీ క్రికెటర్ అఫ్రిది వంటి వారు పాల్గొన్న విజయోత్సవ ర్యాలీలు కూడా నిర్వహించారు. పాక్ కు జరిగిన నష్టాన్ని భారత్ ఉపగ్రహ చిత్రాలతో సహా స్పష్టంగా చూపిస్తున్నప్పటికీ, తమకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని, పైగా భారత్‌కే తీవ్ర నష్టం కలిగిందని పాకిస్థాన్ ఒక దశలో ప్రచారం చేసింది.

## ఇంజినీరింగ్ అర్హతతో ఆర్మీ కొలువు

మొదటిపేజీ తరువాయి

గ్రాడ్యుయేట్ కోర్సు (టీజీసీ-140) ద్వారా అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ కోర్సు ద్వారా ఎంపికైన వారు శిక్షణ అనంతరం నేరుగా లెఫ్టినెంట్ హోదాతో సైన్యంలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగంలో చేరే అద్భుతమైన అవకాశం ఇది. వీరికి ప్రారంభం నుంచే నెలకు రూ.1 లక్షకు పైగా వేతనం అందుతుంది.

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి నిర్దేశిత ఇంజినీరింగ్ విభాగాల్లో బీఈ/బీటెక్ ఉత్తీర్ణులైన వారు లేదా ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న అవివాహిత పురుషులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు. కంప్యూటర్ సైన్స్ పోస్టులకు ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్/ఐటీ) పూర్తిచేసిన వారు కూడా అర్హులే. అభ్యర్థులు జనవరి 1, 2025 నాటికి 20 నుంచి 27 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి, అంటే జనవరి 2, 1998 మరియు జనవరి 1, 2005 మధ్య జన్మించిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆసక్తిగల అభ్యర్థులు ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మే 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకునేందుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేకపోవడం గమనించదగ్గ విషయం.

## కల్తీ మద్యం తాగి 14 మంది మృతి

మొదటిపేజీ తరువాయి

గురయ్యారు. వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యక్తులందరినీ అమృత్‌సర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అమృత్‌సర్ జిల్లాలోని భుల్లార్, తంగ్రా, సంధా గ్రామాల్లో కల్తీ మద్యం సేవించడం వల్ల మరణాలు సంభవించాయి. మరణించిన వారిలో ఎక్కువ మంది గ్రామాల్లోని ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులే. ఈ సంఘటన తర్వాత చర్యలు తీసుకున్న పంజాబ్ పోలీసులు నకిలీ మద్యం సరఫరా చేసిన ప్రధాన నిందితుడితో సహా ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటనపై సీఎం భగవంత్ మాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అలాగే ఆయన దోషులను కఠినంగా శిక్షిస్తామని, ఈ ఘటనపై లోతైన విచారణ జరిపించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఉచిత వైద్య సహాయం అందిస్తుందని సీఎం ప్రకటించారు. కల్తీ మద్యం అమ్మకదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పంజాబ్ ప్రభుత్వం నుండి పోలీసులకు కఠిన ఆదేశాలు అందాయి. దీంతో తాజా ఘటనపై 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

## అదంపూర్ ఎయిర్‌బేస్‌కు మోదీ

మొదటిపేజీ తరువాయి

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం(మే 13) పంజాబ్‌లోని అడంపూర్ వైమానిక స్థావరానికి చేరుకున్నారు. ఇక్కడ భారతీయ వైమానిక సైనికులను కలిశారు. భారత సైనికుల గుండె ధైర్యాన్ని మెచ్చుకున్నారు. యావత్ భారతావని భారత సైన్యం ఉంటే ఉందని భరోసా ఇచ్చారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉదయం ఆదంపూర్ వైమానిక స్థావరానికి చేరుకున్నారు. ఆయన వైమానిక దళంలోని వీర సైనికులతో సంభాషించారు. ఈ సమయంలో, వైమానిక దళ సిబ్బంది ప్రస్తుత పరిస్థితి గురించి ప్రధాని మోదీకి వివరించారు. మోదీ పర్యటనకు సంబంధించిన అనేక చిత్రాలు వెలువడ్డాయి. ఒక చిత్రంలో, ప్రధాని మోదీ వెనుక ఒక భారతీయ యుద్ధ విమానం కనిపిస్తుంది. దానిపై శత్రు పైలట్లు ఎందుకు సరిగ్గా నిద్రపోలేకపోతున్నారు? అని రాసి ఉంది. అంతకుముందు మే 12న ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమయంలో ఆయన పాకిస్తాన్-భారత్ మధ్య వివాదం గురించి వివరించారు. భారత సైన్యాన్ని ప్రశంసిస్తూ, మన సైన్యం పాకిస్తాన్, ఉగ్రవాదులకు తగిన సమాధానం ఇచ్చిందని ఆయన అన్నారు. దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించే రెండవ రోజు, అంటే మే 13న, ఆయన తెల్లవారుజామున ఆదంపూర్ వైమానిక స్థావరానికి చేరుకున్నారు. ఇక్కడ ఆయన ఆర్మీ సిబ్బందిని కలుసుకుని ఆపరేషన్ గురించి కూడా చర్చించారు. ఈ సమయంలో, ప్రధాని మోదీ సైనికులతో ఫోటోలు దిగారు.

## గెస్ట్ లెక్చరర్లకు భారీగా జీతాలు పెంపు

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుతం గంటకు ఇస్తున్న రూ.150 పారితోషికాన్ని రూ.375కు పెంచడం జరిగింది. అంటే నెలకు గరిష్టంగా 72 గంటలకు రూ.27 వేలుగా నిర్ణయించిందన్నమాట. తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని తాజాగా విడుదలైన జీఓలో తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని 475 జూనియర్ కాలేజీల్లో పనిచేసే దాదాపు 1177 మంది గెస్ట్ లెక్చరర్లు లబ్ధి పొందనున్నారు. ఈ మేరకు తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

## పరిశ్రమలకు రెడ్ కార్పెట్

మొదటిపేజీ తరువాయి

చేయడానికి ఆసక్తి చూపుతున్న ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని స్పష్టం చేశారు. దీనివల్ల అనుమతుల ప్రక్రియ వేగవంతమై, సంస్థలు త్వరితగతిన కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలవుతుందని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. విశాఖపట్నం నగరాన్ని అత్యాధునిక ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఐటీ కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.



పౌరసేవలను మరింత సులభతరం చేసే దిశగా, 'మన మిత్ర' యాప్‌లో అందుబాటులో ఉన్న 317 సేవలను నెలాఖరు నాటికి 400కు పెంచాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ధృవపత్రాలకు బ్లాక్‌చెయిన్, క్యూఆర్ కోడ్ సాంకేతికత జోడించాలని, పన్నుల బకాయిల వివరాలను వాట్సాప్ ద్వారా తెలిపేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్‌లో డేటా పాయింట్లు, కేపీఐలను ఇంటిగ్రేట్ చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో పొందుపరచాలన్నారు. వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించే వ్యవస్థను పటిష్టం చేయాలని, విశాఖలో జూన్ 9, 10 తేదీల్లో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కోరారు.

## ఎంఎస్ఎంఈ పార్కులతో ఏపీ ఆర్థిక అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి


అనగాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు.

ఉపాధి కల్పనతోపాటు ఆర్థికంగా రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపేందుకు ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని చంద్రబాబు ఇచ్చారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్తను తయారుచేయడం కోసమే ప్రతి నియోజకవర్గంలోనూ ఒక ఎస్ఎంఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గతంలో ప్రతి ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి అని చంద్రబాబు పిలుపునిస్తే చాలా మంది నవ్వారని.. కానీ ఫలితాలను మనం గత 20 ఏళ్లలో చూశామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్ర సాధించాలంటే పారిశ్రామిక రంగంలోనూ ప్రగతి చాలా అవసరమని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు కారణంగా ఉపాధి కల్పన జరగడమే కాకుండా ఆర్థికంగానూ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామిక వేత్తలుగా మారే యువతను ప్రోత్సహించేందుకు పెట్టుబడి నిధిలో, విద్యుత్ బిల్లులతో పాటు చాలా అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలు అందిస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## ఆ ప్రార్థన మందిరాల కూల్చివేతను నిలిపివేయండి

మొదటిపేజీ తరువాయి

తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. అక్రమ నిర్మాణాలను తొలగించడంతో పాటు అదే ప్రాంతంలో ఉన్న రెండు ప్రార్థనా మందిరాలను కూడా తొలగించాల్సి ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రజల, మత సంస్థల మనోభావాలు దెబ్బతినే చర్యలు తీసుకోవద్దని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అక్కడ స్థానికులు ఏర్పాటు చేసుకున్న దేవాలయం తొలగింపు విషయంలో అభ్యంతరాలపై అధికారులను సీఎం చంద్రబాబు వివరణ కోరారు. ప్రార్థనా మందిరాల తొలగింపు విషయంలో సంయమనం పాటించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి సూచనలతో సోమవారమే నిర్మాణాల తొలగింపు ప్రక్రియను నిలిపివేశామని అధికారులు చెప్పారు.





## తెలంగాణలో ఉరుములు, మెరుపులతో వర్షాలు



మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని ఉత్తర, దక్షిణ జిల్లాల్లో ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు స్పష్టం చేశారు. ముఖ్యంగా పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున ఆయా ప్రాంతాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ఇదిలావుండగా, నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ప్రకటించింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి ఈ రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, అలాగే దక్షిణ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. రుతుపవనాల కదలిక ప్రభావంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల సమూహంలో భారీ వర్షపాతం నమోదవుతోందని వాతావరణ విభాగం తెలియజేసింది.

## వంశీని ఆసుపత్రికి తరలించిన పోలీసులు



మొదటిపేజీ తరువాయి

కోర్టు ఆదేశించింది. అలాగే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిపై మెమో దాఖలు చేయాలని అతడి తరపు న్యాయవాదిని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టు ఆదేశించింది. అదే విధంగా వల్లభనేని వంశీ రిమాండ్‌ను బుధవారం వరకు కోర్టు పోడిగించింది. మరోవైపు.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసును నీరుగార్చే ఉద్దేశంతోనే వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌తోపాటు అతడి అనుచరులు.. ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేయడంతోపాటు దాడి చేశారని పోలీసు దర్యాప్తులో వెల్లడైంది. తాము చెప్పినట్లు వినకపోతే నిన్ను, నీ కుటుంబాన్ని అంతమొందిస్తామని బెదిరించి తమకు అనుకూలంగా వాంగ్మూలం ఇప్పించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది. దీంతో ఈ కేసు దర్యాప్తు అధికారి, సెంట్రల్ ఏసీపీ దామోదర్ సోమవారం విజయవాడలోని ఎస్సీ,ఎస్టీ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన విషయం విధితమే. అదీకాక ఈ కేసులో సీసీ కెమెరా ఫుటేజ్‌లు కీలకమయ్యాయి.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

**–నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు – నగరంలోని వివిధ ప్రాంతాల్లో విస్తృత పర్యటన**



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు నిరంతర కృషి చేస్తున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. మంగళవారం ఆయన అశోక్ నగర్, ఆనంద్ థియేటర్ సమీపంలో గడియారం ఆసుపత్రి, అమీర్ హైదర్ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. హంద్రీ నదిలో జరుగుతున్న ముళ్ళ పొదల తొలగింపు పనులను కమిషనర్ పరిశీలించారు. ఆనంద్ థియేటర్ సమీపంలో కిసాన్ ఘాట్ వెళ్ళు మార్గాన కూడలి ఏర్పాటుకు, గడియారం ఆసుపత్రి ఆధునీకీకరణ పనులను చేపట్టడానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అక్కడే జరుగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే అమీర్ హైదర్ నగర్ కాలనీలో రహదారుల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ నదిలో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, పారిశుధ్య తనిఖీదారులు వలి, మునిస్వామి, లోకేష్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక మరుగుదొడ్లకు మౌలిక వసతులు కల్పించాలి



మన గళం,కర్నూలు పాతబస్తీ : కర్నూలు నగరంలో ఓల్డ్ సిటీ 12 వార్డు వడ్డ గేరి ప్రాంతంలో సామూహిక మరుగుదొడ్లు మహిళలకు పురుషులకు రెండు నెలలైనా క్లీన్ చేయడం లేదు సిపిఎం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సామూహిక మరుగుదొడ్ల ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు సిద్దయ్య అధ్యక్షతన సిపిఎం పార్టీ నాయకులు అబ్దుల్ దేశాయ్ షేక్ మోస చాంద్ బాషా వారు మాట్లాడుతూ 12వ వార్డు వడ్డ గేరి ప్రాంతంలో టిడిపి ప్రభుత్వం అధికారం వచ్చినప్పుడు కర్నూల్ మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వల్ల రెండు నెలల నుండి సామూహిక మరుగుదొడ్లు మరమ్మత్తులు లేక శుభ్రం చేయలేక ఉన్నాయి వడ్డె గేర్ లో అక్కడున్న మహిళలు దుర్వాసన భరించలేక సామాజిక మరుగుదొడ్ల పోవడం చాలా కష్టంగా ఉంది .పేద ప్రజలు అక్కడున్న చాలామంది ఇండ్లకు మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు టిడిపి ప్రభుత్వం అధికారం వచ్చినప్పుడు నుండి మునిసిపాలిటీలో ఉన్న సిబ్బందిని తొలగించి కొత్త సిబ్బందిని నియమించలేక చాలా చోట్ల సామూహిక మరుగుదొడ్లు క్లీన్ చేయడంలో మనుషులు కేటాయించడం లేదు క్లీన్ చేయడంలో కూడా సిబ్బంది కొరత ఉంటే కూడా ఉన్న సిబ్బంది ఎక్కువ పని చేపిస్తున్నారు కార్పొరేషన్ నిధులంతా కాంట్రాక్టకు మునిసిపల్ అధికారులకు కార్పొరేటర్లకు ఏ విధంగా లాభాపేక్షంగా ఉంటావో ఆ పనులు మాత్రమే చేస్తున్నారు ప్రజలకు ఉపయోగపడే పని మాత్రం చేయడం లేదు.అక్కడున్న వార్డు కార్పొరేటర్ మునిసిపల్ అధికారులు స్పందించి ఇప్పటికైనా సామూహిక మరుగుదొడ్లకు కరెంటు వాటరు క్లీన్ చేయడానికి మున్సిపాలిటీ నుంచి మనుషుల్ని కేటాయించాలి.లేనిపక్షంలో వడ్డె గేరి ప్రజలను సమీ.కరించి మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేణు, షమీం ,బదురునిసా ,జయమ్మ పాల్గొన్నారు.

# కార్మికులను బానిసలుగా మార్చే కార్మిక కోడ్లను రద్దు చేయాలి




మన గళం,కర్నూలు కొత్తబస్టాండ్ : కార్మికులను బానిసలుగా మార్చే కార్మిక కోడ్లను రద్దు చేయాలని, మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి. సిఐటియు ఓల్డ్ సిటీ ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు పిలుపు నిచ్చారు. సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ అన్ని యూనియన్ ల ఆఫీస్ బేరర్ సమావేశం సిఐటియు నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన సుర్జీత్ భవన్లో జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్య భావోద్వేగాలలో కులాల మధ్య మతాల మధ్య భేదాభిప్రాయాలను సృష్టిస్తూ దేశ ఐక్యతను దెబ్బతీస్తున్నారని తెలిపారు, దేశంలో అవినీతి పెరిగిపోయిందని గత కాంగ్రెస్ ప్రభుత్వము అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తూ దేశ ఐక్యతను విచ్చిన్నం చేస్తుందని 2014 ఎన్నికల ముందు కార్పొరేట్లతో కలిసి విస్తారంగా ప్రచారం చేసిన బిజెపి అధికారంలోనికి వచ్చిన తర్వాత ఎవరు చేయలేనంత అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను దేశం కోసం ధర్మం కోసం అని భక్తి పేరట భావోద్వేగాలకు గురిచేస్తూ పెద్ద నోట్ల రద్దు,జీఎస్టీ, ఒకే దేశం, ఒకే భాష, ఒకే సంస్కృతని మొదలుపెట్టి, దేశ సంపదను అంబానీ, అదానిలకు అప్పనంగా అప్పజెపుతుందని విమర్శించారు, కార్పొరేట్లకు ప్రభుత్వ సంస్థలను అప్పజెపడమే కాకుండా ప్రజలపై అనేక రకాల భారాలు వేస్తూ ప్రజలను అప్పులపాలు చేస్తూ మానసిక ధైర్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపారు, బ్రిటిష్ వాడి కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడి దారులకు కార్పొరేట్లకు దోచుకోవడానికి అడ్డంగా ఉన్నాయని రోజు రోజుకు కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తూ కార్మిక కోడ్లను కార్మికులకు తెలియ కుండానే అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ బీజేపీ ప్రభుత్వం రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ఓలా, ఉబర్ లాంటి కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ మోటార్ వర్కర్ కార్మికులకు ఉరితాడు లాంటి రోడ్డు భద్రత చట్టాలను తెచ్చి వారి కడుపు కొడుతున్నారని విమర్శించారు, భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ వారికి నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు, అంగడి వాడి ఆశ వర్కర్స్, హెల్త్ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వకుండా పని ఒత్తిడి పెంచి ఉద్యోగాలు వెళ్లి పారిపోయే విధంగా ఒత్తిడి చేస్తున్నారని గుర్తు చేశారు, హమాలి కార్మికులు అసంఘటిత కార్మికులు అనేక సంవత్సరాల నుండి సంక్షేమ బోర్డు కోసం పోరాటం చేస్తున్న పట్టించుకోకపోగా వారిపైనే నిర్బంధాలను విధిస్తూ పని హక్కు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నందున ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగానే మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పిలుపునిచ్చిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐటియు నగర్ ఆఫీస్ బేరర్స్ మైమూద్,ఖాజా పాషా,రామకృష్ణ,సోలమన్ రాజు, రాంబాబు, కుమార్, మాసుం, మద్దిలేటి, షేక్ష, అయ్యన్న,రాజు, యాకోబు, బజారి, వినయ్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# అదానీ కంపెనీకి లాభాలు పెంచడం ముఖ్యమా

- ప్రజలకు కరెంటు భారాలు పడకుండా చేయడం ముఖ్యమా
- ప్రజలకు సమాధానం చెప్పాలి కూటమి ప్రభుత్వం
- సిపిఎం నేతల డిమాండ్

మన గళం,కర్నూలు సిటి : కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరామ నగర్ లో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సిపిఎం పార్టీ వార్డ్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ నగర్ లో స్మార్ట్ మీటర్ మాకొద్దు కరెంటు చార్జీలు తగ్గించాలి అనే స్టిక్కర్లను ప్రజలను చైతన్యం చేస్తూ ఇంటింటికి స్టిక్కర్లను అందజేసి అంటించడం జరిగింది అదా నీ కంపెనీకి లాభాలు పెంచడం ముఖ్యమా! ప్రజలకు కరెంటు భారాలు తగ్గించడం ముఖ్యమా! ప్రజలకు సమాధానం చెప్పాలి అంటూ కరెంటు చార్జీలు తగ్గించాలంటూ స్మార్ట్ మీటర్ వద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు . ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజలు స్వచ్ఛందంగా వారింటికి స్టిక్కర్లు వేసుకొని నిరసన తెలియజేశారు సిపిఎం వార్డు నాయకులు ఎస్ అస్మత్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా స్మార్ట్ మీటర్లు మాకు వద్దు కరెంటు చార్జీలు తగ్గించాలి అని ప్రజలను చైతన్యం చేస్తూ స్టిక్కర్లు అంటిస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2020 సంవత్సరంలో తీసుకువచ్చిన నూతన విద్యుత్ విధానం వల్ల ప్రజలమీదవిద్యుత్భారాలువిపరీతంగా పడుతున్నాయి. గతంలో ఒక యూనిట్ ధర 1.90 పైసలు ఉండగా పారిశ్రామికవేత్త ఆదాని కంపెనీ లాభాల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2:49 పైసలకు సెకి ఒప్పందం చేసుకొని రాష్ట్ర ప్రజల పైన అదనంగా 50 పైసలు యూనిట్ పై అదనపు భారం మోపారు. స్మార్ట్ మీటర్ కనుక మన ఇంటికి పెడితే సెల్ ఫోన్ కు రీఛార్జ్ చేసుకున్న విధంగా ముందుగానే డిపాజిట్ చెల్లించి కరెంటు వాడుకోవలసిన పరిస్థితి ఉంటుంది. రీఛార్జ్ టైం అయిపోయిన వెంటనే కరెంటు కట్ అవుతుంది. ఒక రోజులో ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల వరకు కరెంటు ఎక్కువగా వాడతారు కనుక యూనిట్ ధర ఎక్కువగా ఉంటుంది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు యూనిట్ ధర మధ్యస్థంగా ఉంటుంది. రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు యూనిట్ ద్వారా తక్కువగా ఉంటుంది అంటే ఒక రోజు 24 గంటల్లో యూనిట్ ధర మూడు రకాలుగా మారుతుంది ఇది చాలా ప్రమాదకరమైన స్మార్ట్ మీటరు అందుకనే ఈ మీటర్ వద్దని సిపిఎం పార్టీ కోరుతున్నది అందుకనే పాత కరెంటు పద్ధతినే అమలుచేయాలని కోరుతున్నాం.తెలుగుదేశంప్రభుత్వం అధికారంలోకి రాకముందు స్మార్ట్ మీటరు చాలా ప్రమాదకరం దీన్ని పగలగొట్టండి అనేటువంటి నినాదం ఇచ్చి ఇప్పుడు ప్రజల కు బలవంతంగా స్మార్ట్ మీటర్ పెట్టడం చాలా దుర్మార్గం అన్నారు స్మార్ట్ మీటరు పెడితే కరెంటు చార్జీలే కాక అదనంగాకరెంటువినియోగదారుని పైన స్మార్ట్ మీటర్ ఖరీదు 12,500 అదనపుభారం పడుతుంది. కనుక స్మార్ట్ మీటర్ను వ్యతిరేకిద్దాం కరెంటు చార్జీలు తగ్గించాలని పోరాడుదాం సిపిఎం పార్టీ చేపట్టే పోరాటాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు ఆర్ రాజుమహమ్మద్ గౌస్ విజయ భాస్కర్ చాంద్ బాషా రాజు ఆచారి మహిళలు ఆర్ నలిని లీలావతివెంకటేశ్వరమ్మ కోటమ్మ లక్ష్మీదేవి సుశీలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : భూ సేకరణ కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో భూ సేకరణ కేసుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్లకు సంబంధించి మండలాల వారీగా భూసేకరణ కేసుల గురించి సమీక్షించారు..ఏ మండలంలో ఎన్ని భూసేకరణ సమస్యలు ఉన్నాయి, ఎంత డబ్బు చెల్లించాల్సి ఉంది, అందుకు సంబంధించి తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను అడిగి తెలుసుకున్నారు...భూసేకరణ కు సంబంధించి కోర్టు కేసులపై వెంటనే స్పందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పరిహారం చెల్లింపునకు సంబంధించి అవసరమైన నిధుల కేటాయింపు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని,ఈ అంశంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కి సూచించారు. శాఖల వారీగా ఏ ఏ కేసులు ఉన్నాయి, ఎంత డబ్బు చెల్లించాలి అన్న వివరాలతో నివేదిక ను సిద్ధం చేయాలని కలెక్టర్ డిఆర్వో ను ఆదేశించారు....ఈ నివేదికను సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ లు, సిసిఎల్ఏ, జీపీ, ఏజిపి లకు పంపాలని కలెక్టర్ ఆదేశించారు..భూ సేకరణ కేసులకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిని సంబంధిత ఆర్డీఓ లకు పంపించాలని కలెక్టర్ భూ సేకరణ సెక్షన్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, అనూరాధ, అజయ్ కుమార్, జిపి , ఏజిపి లు తదితరులు పాల్గొన్నారు

# సుంకులమ్మ గుడిలో ప్రత్యేక పూజలు



మన గళం,కర్నూలు సిటీ : గుత్తి సమీపంలో ఉన్న కరిడికొండ బాట సుంకులమ్మకు వైకాపా నేత అక్కిమి హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటసాని దంపతులు హాజరయ్యారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అపద్ధపు హామీలు ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి

- లోకేష్ పాదయాత్ర హామీలకు పసలేకుండా పోయింది.
- నిరుద్యోగులను మోసం చేసిన కూటమి సర్కార్
- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు




మన గళం,కర్నూలు పాతబస్తీ : రాష్ట్రంలోని నిరుద్యోగులను కూటమి సర్కార్ నిలువునా మోసం చేసిందని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంద్ర నాయుడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం కర్నూలు నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మహేంద్ర నాయుడు మాట్లాడుతూ డియస్సి పేరుతో 24 వేలకు పైగా ఖాళీగా ఉంటే 16 వేలు పోస్టులు భర్తీ చేసి మిగతా పోస్టులకు మ్పొండి చెయ్యి చూపించిందన్నారు. అలాగే యూని వర్శిటీల్లో, మెడికల్ కలేజీల్లో , లైబ్రరిలో, జూనియర్, డిగ్రీ కాలేజీల్లో సంవత్సరాలుగ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆ ఉద్యోగాల భర్తీ పై ఎటువంటి ఆలోచన చెయ్యడం లేదన్నారు. 2014-19 లో కూడా తెలుగుదేశం ప్రభుత్వం నిరుద్యోగులకు భృతి ఇస్తామంటూ ఎంతో ఆర్భాటంగా ప్రకటించిందన్నారు. వారి పార్టీలోని రాజకీయ నిరుద్యోగులకు మాత్రమే భృతి కల్పించి, నిరుద్యోగులను మోసం చేశారన్నారు. తిరిగి తాజా ఎన్నికల్లో కూటమి పార్టీలను గెలిపిస్తే లక్షల సంఖ్యలో ఉద్యోగాలు, నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామంటూ ఆశలు కల్పించారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఎందుకు దీనిపై బడ్జెట్‌లో కనీస కేటాయింపులు కూడా చేయ లేదని ఆయన ప్రశ్నించారు. ప్రతిసారీ గత ప్రభుత్వం అప్పులు చేయ్యడం వల్లనే ఎవరికి న్యాయం చేయలేక పోతున్నామంటూ చంద్రబాబు పదేపదే అబద్దాలు చెప్పి అందరి చెవుల్లో పూలు పెడుతున్నారన్నారు. అధికారంలోకి రాకముందు పవన్ కల్యాణ్ ఎగిరెగిరి గంతులేసిన వ్యక్తి నేడు నిరుద్యోగులకు న్యాయం చేయ్యటంలో మోసం చేశారన్నారు అధికారమే లక్ష్యంగా లోకేష్ పాద యాత్ర పనికిరాని యాత్రగ చరిత్రలో మిగిలిపోతుందన్నారు. ఎన్నికల నాడు ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుండ చంద్రబాబు మోసం వల్లే నేడు ప్రజలు, నిరుద్యోగుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. భవిష్యత్ లో యూత్ కాంగ్రెస్ అన్ని వర్గాలకు అండగ ఉంటు పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా చైర్మెన్ ఎన్ సి బజారన్న , ఓబిసి జిల్లా చైర్మెన్ డివి సాంబశివుడు, మైనారిటీ సెల్ జిల్లా చైర్మెన్ షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకట్, ఆశోక్, రాజు, మహేష్, వంశి, నంద, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారాలు వేసే స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని వ్యతిరేకించండి

- సిపిఎం నేతల డిమాండ్



మన గళం,కర్నూలు సిటీ : నగరంలోని స్థానిక బుధవార్ పేట15వ వార్డు లో కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసే స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు ఆర్ కృష్ణ సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళ్లి సిపిఎం పార్టీ నాయకులు పదగల కరెంట్ చార్జీలతో ఇప్పటికే భారంగా ఉన్నాయని బుధవార్ పేట వీధి ప్రజలు చెప్తా ఉన్నారు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని స్పాట్ మెటల్ పెడతా ఉంటే ఆనాడు ఉన్నటువంటి ప్రతిపక్ష నాయకుడు లోకేష్ బాబు స్మార్ట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకించండి అని మాట మీటర్లను బిగిస్తే పగలగొట్టండని బుకాయించిన కూటమి ప్రభుత్వం నాయకులు చంద్రబాబు నాయుడు ఇప్పుడు స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని అమలు చేస్తా ఉన్నారు అదాని అంబానీ కంపెనీతో ఒప్పందం చేసుకున్న దాంట్లో భాగమే స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలపై భారాలు మోపేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారు ఉన్నారు కాబట్టి ప్రజలు అప్రమతమై తమ ఇండ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే వద్దని ప్రభుత్వాన్ని నిలదీయాలని సిపిఎం పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి లక్ష్మన్న ఎం రాజు ఎన్ రాజు ఆర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ప్రజలపై భారాలు వేసే స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని వ్యతిరేకించండి

-సిపిఎం నేతల డిమాండ్
మన గళం,కర్నూలు సిటీ : నగరంలోని స్థానిక బుధవార్ పేట15వ వార్డు లో కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసే స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు ఆర్ కృష్ణ సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళ్లి సిపిఎం పార్టీ నాయకులు పదగల కరెంట్ చార్జీలతో ఇప్పటికే భారంగా ఉన్నాయని బుధవార్ పేట వీధి ప్రజలు చెప్తా ఉన్నారు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని స్పాట్ మెటల్ పెడతా ఉంటే ఆనాడు ఉన్నటువంటి ప్రతిపక్ష నాయకుడు లోకేష్ బాబు స్మార్ట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకించండి అని మాట మీటర్లను బిగిస్తే పగలగొట్టండని బుకాయించిన కూటమి ప్రభుత్వం నాయకులు చంద్రబాబు నాయుడు ఇప్పుడు స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని అమలు చేస్తా ఉన్నారు అదాని అంబానీ కంపెనీతో ఒప్పందం చేసుకున్న దాంట్లో భాగమే స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలపై భారాలు మోపేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారు ఉన్నారు కాబట్టి ప్రజలు అప్రమతమై తమ ఇండ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే వద్దని ప్రభుత్వాన్ని నిలదీయాలని సిపిఎం పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి లక్ష్మన్న ఎం రాజు ఎన్ రాజు ఆర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ పదో తరగతి ఫలితాల్లో కర్నూలు విద్యార్థిని డి.లాస్యరెడ్డికి స్టేట్ ఫస్ట్ ర్యాంకు



మన గళం,కర్నూలు విద్య : కర్నూలు నగర శివార్లలోని దిన్నెదేవరపాడు లో ఉన్న కట్టమంచి సెకండరీ పాఠశాల (శ్రీ చైతన్య అకడమిక్ మేనేజ్మెంట్) ఆధ్వర్యంలో నేడు దేశ వ్యాప్తంగా విడుదలైన 10వ తరగతి. సిబిఎస్ఇ పరీక్షా ఫలితాల్లో డి. లాస్యరెడ్డి అనే విద్యార్థిని . 496/500 మార్కులు సాధించి స్టేట్లోనే మొదటి స్థానంగా నిలిచి, జిల్లా స్థాయిలో ప్రభంజనం సృష్టించారు. ఇందుకు గాను ఆ విద్యార్థినిని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం వారు అభినందించారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఏజిఎం సురేష్ ,పాఠశాల ఆర్.ఐ.రంగారెడ్డి , ప్రిన్సిపల్ కీర్తి ,డీన్ పవన్ కుమార్ ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

# అంగన్వాడి వర్కర్స్.అండ్ హెల్పర్స్.యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 20 దేశవ్యాప్త సమ్మె



మన గళం కోడుమూరు: అంగన్వాడి వర్కర్స్.అండ్ హెల్పర్స్.యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారం కొరకై ఈనెల 20 తారీఖున జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈరోజు కోడుమూరు ఐసిడిసి ఆఫీసులో సమ్మె నోటీసు ఇవ్వడం అయినది ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎం ఎస్ ఏ. గఫూర్మియా.జీపీ వీరన్న అరుణ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ .కార్మిక చట్టాలను ఎన్నో రకాల పోరాటాలు ద్వారా సాధించుకున్న 44 రకాల చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులకు కట్టు బానిసలుగా చేస్తున్నారు కార్మికుల హక్కుల కొరకై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఐ సి డి సి బడ్జెట్ పెంచాలి గ్రాట్యూటీ జీవో నెంబర్ 8ని మార్పు చేయాలి పెన్షన్ ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మారుస్తూ జీవో ఇవ్వాలి వేసవి సెలవులు ఇవ్వాలి కార్మిక కోడ్లను రద్దు చేయాలి బాల సంజీవి యాపులను మార్పు చేయాలి రైల్వే విద్యుత్బ్యాంకు ఇన్సూరెన్స్ తదితర ప్రభుత్వ రంగాల్లో ప్రైవేటీకరణ ఆపాలని వారన్నారు ఈ డిమాండ్లతో కూడిన సమ్మె నోటీస్ ఇవ్వడమైనది

# క్రమంగా దిగి వస్తున్న పసిడి, వెండి ధరలు..

మన గళం : అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపధ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్లెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది.అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపధ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్లెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈరోజు మంగళవారం మే 13 వ తేదీన తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరమైన హైదరాబాద్ లో ప్యూర్ గోల్డ్ అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,870లు గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,790లు గా కొనసాగుతోంది. అయితే ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విశాఖ పట్నం, విజయవాడ, పొద్దుటూరు, వరంగల్ ల్లో కూడా కొనసాగుతున్నాయి.

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ ఆర్ధిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88 940లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 97,020లు గా కొనసాగుతోంది. కోల్ కతా లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

రిజర్వేషన్లపై కులగణన ప్రభావం

భారత దేశంలో బ్రిటిష్ పాలనా కాలం నుండే జనాభాను లెక్కించడం మొదలైంది. 1881లో మొదలైన జనగణన ప్రతి పదేళ్ళకోసారి లెక్కించడం జరుగుతున్నది. 1931 జనగణన వరకు కులాల వివరాల్ని కూడా సేకరించేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో జరిగిన జనగణన నుండి షెడ్యూల్డు కులాలు, తెగల వారిని మినహాయించి మిగిలిన కులాల వివరాల్ని నమోదు చేయడం లేదు. 2021 లో జరగాల్సిన జనగణన కరోనా మహమ్మారి వల్ల జరగలేదు. వివిధ రాష్ట్రాలో అసెంబ్లీ ఎన్నికలు, తదనంతరం లోక్‌సభ ఎన్నికలు జరగడంతో జనాభా లెక్కలు వాయిదా పడుతూ వచ్చాయి. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనూహ్యంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేయనున్నట్లు ప్రకటించింది. జనాభా లెక్కలు అనే అంశం భారత రాజ్యాంగంలోని కేంద్ర జాబితాలో పేర్కొనబడిన అంశం కాబట్టి కేంద్రమే సమగ్రంగా జనగణన చేస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. భారత దేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. వివిధ మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు ఎన్ని ఉన్నా మనమంతా భారతీయులమనే భావన ఇక్కడి ప్రజల్లో బలంగా ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగే ఎనిమిదో జనగణన ఇది. దీంట్లో కులాలవారీగా వివరాల్ని సేకరించడం ద్వారా దేశంలో ఉన్న 28 రాష్ట్రాలు, 8 కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాల్లో ఆయా సామాజిక వర్గాల్లోని కులాల జనాభాతోపాటు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వారి వాటా కూడా తెలిసే అవకాశం ఉంటుంది. దేశంలో జనాభాను ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలుగా వర్గీకరించారు.

అయితే ఒక్కో కులం, ఒక్కో రాష్ట్రంలో, ఒక్కో వర్గంలో ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో ఆయా కులాల సామాజిక, ఆర్థిక వెనకబాటు ఆధారంగా ఈ విధంగా వర్గీకరించబడ్డాయని చెప్పవచ్చు. ఒక రాష్ట్రంలో ఒక సామాజిక వర్గం ఒసి జాబితాలో ఉంటే మరో రాష్ట్రంలో బిసి జాబితాలో చేర్చబడింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1976 వరకు బిసి జాబితాలో ఉన్న కొన్ని కులాల్ని ఎస్‌టి జాబితాలోకి చేర్చడం జరిగింది. ఇప్పటికీ చాలా కులాలు తమను బిసి, ఎస్‌సి, ఎస్‌టిల జాబితాలో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ని డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కలతోపాటు కులాల వారీగా వివరాల్ని సమగ్రంగా సేకరించడం వల్ల దేశవ్యాప్తంగా ఏయే కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటుకు గురయ్యాయో తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగే వీలుంటుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కులగణన జరపాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రచారం చేసింది. తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్ పరిమితిని తొలగిస్తామని కూడా చెప్తోంది. దేశవ్యాప్తంగా పౌరులందరికీ విద్య, ఉద్యోగావకాశాలతోపాటు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని కల్పించడం రిజర్వేషన్ ముఖ్య ఉద్దేశంగా చెప్పవచ్చు. 2011 జనగణన ప్రకారం దేశంలో ఎస్‌సి సామాజిక వర్గజనాభా 16.6% అయితే వారికి 15% రిజర్వేషన్, ఎస్‌టి జనాభా 8.6% అయితే వారికి 7.5% రిజర్వేషన్ అమలవుతుంది. ఒబిసి జాబితాలో ఉన్న వారికి 27% రిజర్వేషన్ అమలు అవుతుంది. అయితే ఒబిసి జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. పేదరికానికి కులం, వర్గంతో సంబంధం లేదని 2019 లో కేంద్ర ప్రభుత్వం ఒసిల్లోని పేదల కోసం ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇడబ్ల్యుఎస్ చట్టం తీసుకువచ్చి 15(6), 16(6) ఆర్టికల్స్ ప్రకారం 10% రిజర్వేషన్‌ను కల్పించింది. దీంతో దేశంలోని ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల్లో అర్హులైన ప్రతి వ్యక్తికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అవకాశం ఏర్పడింది.రిజర్వేషన్ అనే అంశం సమాజంలోని సామాజిక న్యాయం, సమానత్వం, చట్టపరమైన పరిమితుల మీద ఆధార పడి ఉంటుంది. ఈ అంశం పై భారత సుప్రీంకోర్టు 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50% పరిమితిని నిర్దేశించింది. తెలంగాణలో కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో బిసిలకు కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా కులగణన నిర్వహించి రాష్ట్ర జనాభా 3.70 కోట్లని తెలిపింది. దేశంలో రిజర్వేషన్ పెంపు అంశం తెర మీదకు వచ్చినపుడు అందరికీ తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ విధానం గుర్తుకు వస్తుంది. కానీ అక్కడ ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌లో చేర్చడం వల్ల న్యాయ సమీక్షకు అతీతంగా మారింది. 2007లో వచ్చిన ఐ.ఆర్ కోయల్హో కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెబుతూ 9 వ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉండరాదని, అవి న్యాయ సమీక్షకు అతీతం కావని పేర్కొంది. రిజర్వేషన్ పెంపు అంశం కేంద్ర పార్లమెంటు అధికార పరిధిలో రాజ్యాంగ సవరణతో ముడిపడి ఉంటుంది. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రభావం రిజర్వేషన్ల పై ఏ విధంగా ఉండబోతుందో అన్నదానికి కాలమే సమాధానం చెప్తుంది.

## వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి

**- 2 లక్షల ఎకరాల భూములు సాగులోకి తెచ్చేందుకు రైతులను ప్రోత్సహించండి**
**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మన గళం, నంద్యాల కలెక్టరేట్ : డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో వ్యవసాయంలో కిసాన్ డ్రోన్స్ వినియోగంపై గ్రూప్ కన్వీనర్, కో–కన్వీనర్, అధికారులు, ఎఫ్పిఓలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురలీకృష్ణ, ఎల్డిఎం రవీందర్ కుమార్, ఆర్ఆర్ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.రామకృష్ణా రావు, నాబార్డు డిడిఎం, డ్రోన్ నిర్వాహకులు చైతన్య, రైతులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కిసాన్ డ్రోన్స్ సాంకేతికత వినియోగం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుక రావడంతో పాటు రైతులకు మెరుగైన ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతు గ్రూపులకు కూడా డ్రోన్స్ ఇవ్వడం జరిగిందని జిల్లాలో ఇప్పటి వరకు 40 డ్రోన్స్ వరకు వినియోగించడం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అధునాత సాంకేతికత రావడం జరుగుతుందని వాటిని రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. డ్రోగో కృషి 3ప్రో అనే డ్రోన్ సుమారు 9.8 లక్షల వరకు ఖర్చు అవుతుందని అందులో 80 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, ఈ డ్రోన్ లో ఆటోమేటిక్, మాన్యువల్ పద్ధతి ద్వారా వినియోగించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఆటోమేటిక్ విధానం ద్వారా రైతుల దగ్గర ఉన్న ఎఫ్ఎంబి కాపీలో ఉన్న రేఖాంశం, అక్షాంశల వివరాలను డ్రోన్ లో నమోదు చేస్తే మనిషి అవసరం లేకుండా పొలం మొత్తం స్ప్రే చేసే అవకాశం ఉంటుందని, అదే విధంగా మాన్యువల్ పద్ధతిలో రిమోట్ కంట్రోల్ ద్వారా పొలం గట్ల మీద నిలబడి కూడా ఆపరేట్ చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ డ్రోన్ లో ఉన్న సెన్సార్ ద్వారా గట్టు ఎత్తుల పల్లలాలు, విద్యుత్ తీగలు గుర్తించి స్ప్రే చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో 5 సెట్ల పునర్వినియోగించే బ్యాటరీలు ఉంటాయని 1 సెట్టు బ్యాటరీ ద్వారా నాలుగు ఎకరాలు, మొత్తం 5 సెట్టు బ్యాటరీల ద్వారా 20 ఎకరాల వరకు స్ప్రే చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ బ్యాటరీలు రీచార్జ్ చేయడానికి 45 ని.ల సమయం పట్టే అవకాశం ఉందన్నారు. నానో యూరియా వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెరగడం వల్ల డ్రోన్స్ వినియోగం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పొలాల్లో మోతాదుకు మించి రసాయనాలు వాడటం ద్వారా మైక్రో న్యూట్రియెంట్స్ తగ్గి భూమి నిస్సారవంతం అవుతుందన్నారు. భూమిలో కార్బన్ కంటెంట్ 3% కంటే తక్కువగా ఉందని... భూమి సారాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పంటలకు అవసరం వున్నా, లేకున్నా తడి ఇవ్వడం ద్వారా సూక్ష్మ పోషకాలు తగ్గి పంట దిగుబడి తగ్గుతోందని... వీటి నివారణ కోసం డ్రోన్స్ సరైన పరిష్కారమన్నారు. జిల్లాలో సుమారుగు 2 లక్షల ఎకరాల వరకు ఒకే పంట వేసి పంట పొలాలను బీడు భూములుగా వుంచకుండా వాటిలో వ్యవసాయ, ఉద్యానవన పంటలైన నువ్వులు, బ్లాక్ గ్రామ్, సోయా, కొర్ర తదితర పంటలు వేసేలా రైతులను ప్రోత్సాహించాలన్నారు. డ్రోన్స్ కు పొలాల దగ్గర ఛార్జింగ్ పెట్టుకునే అవకాశంతో పాటు డ్రోన్స్ ట్యాంకు సామర్థ్యాన్ని పెంచేలా చూడాలని డ్రోగో నిర్వాహకులను కలెక్టర్ కోరారు. అదే విధంగా ఈ డ్రోన్ లో ఎటువంటి సాంకేతిక సాయం కోసం టోల్ ఫ్రీ నెం.9294892948 ను సంప్రదించాలన్నారు. నంద్యాల పట్టణం కోవెలకుంట్ల రోడ్ లో ఉన్న డ్రోన్ సర్వీసు సెంటర్ షాపు నెం.14,15 ఆర్.ఆర్.ఆర్. రెస్టారెంట్ దగ్గర, రైతునగర్ లో వున్న సర్వీస్ సెంటర్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారి, నాబార్డు డిడిఎం, ఎల్డిఎం, డ్రోన్ సంస్థ నిర్వాహకులు కిసాన్ డ్రోన్స్ సాంకేతిక వినియోగం, ఉపయోగాలు, బ్యాంకు రుణం తదితర అంశాలపై వ్యవసాయ అధికారులు, రైతులకు అవగాహన కల్పించారు.

## లారీ - బైక్ ఢీ..వ్యక్తి మృతి.



మన గళం అవుకు : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం లోని మెట్టుపల్లె గ్రామం వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మెట్టుపల్లె గ్రామ శివారులోని అవుకు రహదారి లో బైక్ ను లారీ బలంగా ఢీ కొట్టడంతో రస్సుల్ నాయక్(60) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అదే బైక్ పై ప్రయాణిస్తున్న రస్సూల్ నాయక్ మనువడు బైక్ నుండి దూకి ప్రాణాలు కాపాడు కోవడం జరిగింది. ఎస్ ఆర్ బీసీ లోకి కూలీ పనులు కోసం మనువడు తో కలిసి బైక్ పై వెళ్తుండగా మెట్టుపల్లె గ్రామ శివారులోకి రాగానే మెట్టుపల్లె నుండి మొక్కజొన్న లోడుతో వస్తున్న లారి ఢీ కొట్టడడం తో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టి నట్లు అవుకు పోలీసులు తెలిపారు.

## రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్**
**- పారిశ్రామికవేత్తలకు అనుకూల వాతావరణం రాష్ట్రంలో కల్పిస్తున్నాం**
**- రాష్ట్రాభివృద్ధిలో అధికారులు కూడా భాగమవ్వాలి**
**-ఏపీఐఐసీ కార్యాలయంలో నిర్వహించిన జీ.యంల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి టి.జి భరత్**



మన గళం,మంగళగిరి : ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో అన్ని జిల్లాల జీ.యంలతో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో పరిశ్రమల శాఖ కమిషనర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు, పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న కంపెనీలకు సంబంధించిన అనుమతుల వివరాలు ఆరా తీశారు. గత 5 ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. ఆర్సెలార్ మిట్టల్, బిపిసిఎల్, ఎల్.జి ఎలక్ట్రానిక్స్, టఫే, టాటా కన్సల్టెన్సీతో పాటు అన్ని కంపెనీల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఇండస్ట్రియల్ పాలసీ ఎంఎస్ఎంఈ పాలసీలను వివరించారు. పారిశ్రామికవేత్తలకు ఇవ్వాల్సిన రాయితీల గురించి జిల్లాల వారీగా, పరిశ్రమల వారీగా చర్చించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఏ జిల్లాలో పరిశ్రమలు పెడుతున్నారో అక్కడి అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తోందన్నారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి సమస్య ఉండకూడదన్నారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్రాభివృద్ధిలో అధికారులు భాగమవ్వాలని మంత్రి చెప్పారు. పెద్ద పెద్ద కంపెనీలతో పాటు ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ పార్క్‌లు ఏర్పాటవుతున్నాయన్నారు. దీని ద్వారా స్థానికంగా పెట్టుబడులు రావడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. పరిశ్రమల ఏర్పాటులో జిల్లా స్థాయిలో జీ.యంల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా పనిచేయాలని మంత్రి టి.జి భరత్ ఆదేశించారు.

# జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలి

- వార్తా కథనాలపై వెంటనే స్పందించాలి
- ప్రతి రోజు ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు సమీక్ష చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో తాగునీటి సరఫరా అంశంపై ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు,మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటికి సంబంధించి ఇది కీలకమైన సమయం అని, జూలై మాసం వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి, జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పత్రికల్లో తాగునీటి సమస్యలకు సంబంధించి వచ్చే కథనాల పై వెంటనే స్పందించి, వాటిని పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి రోజు ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు, ఈవో పీఆర్డీ లు సమీక్ష చేసుకోవాలన్నారు..రక్షిత మంచినీటి పథకాలు, ట్యాంకులు, ఫిల్టర్లు, పంపిణీ వ్యవస్థ సరిగా ఉందో లేదో చూసుకోవాలన్నారు.. పంచాయతీ,మండల పరిషత్ , జిల్లా పరిషత్ నిధులను వినియోగించుకుని అవసరమైన వాటికి వెంటనే మరమ్మతులు చేయాలన్నారు..ఇంకా నిధులు అవసరం అయితే ప్రభుత్వానికి రాయాలని అధికారులకు సూచించారు..కోడ్ ఆలూరు, ఆస్పరి, తుగ్గలి, మంత్రాలయం, గోనెగండ్ల, కౌతాళం, ఎమ్మిగనూరు, నందవరం, కోసిగి, హొళగుంద తదితర మండలాల్లో తాగునీటి ఇబ్బందులపై వచ్చిన కథనాల గురించి అధికారులతో ఆరా తీశారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులను పరిష్కరించారా అని ఎంపిడిఓ లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లను ప్రశ్నించారు..ఆయా మండలాల్లో తీసుకున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోల తో మాట్లాడుతూ ఆయా డివిజన్ లలో నీటి సమస్యలపై ప్రతి రోజు సంబంధిత అధికారులతో సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. వార్తా కథనాలు, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ పై వెంటనే స్పందించి అధికారులను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు..అవసరమైన చోట నీటిని ట్రాన్స్పోర్టేషన్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పట్టణ ప్రాంతాలలో నీటి సమస్య గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను అడిగి తెలుసుకున్నారు..వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. కర్నూలు లో ఎస్ ఎస్ ట్యాంక్, సుంకేసుల రిజర్వాయర్ లో పూర్తి సామర్థ్యంతో నీటి నిల్వ ఉండడం వల్ల తాగునీటికి ఇబ్బంది లేదని మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు వివరించారు.. అలాగే ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు లో కూడా నీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయా పట్టణాల మున్సిపల్ కమిషనర్ లు వివరించారు. గాజులదిన్నె రిజర్వాయర్, ఎల్ ఎల్ సి ల గురించి ఇరిగేషన్ ఎస్ ఈని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు,ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (06.05.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (13.05.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# ప్రజలు వాస్తవాలను గమనించాలి

- కార్బన్ టెట్రాక్లోరైడ్ భారత ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి పొందిన వ్యవసాయ రసాయనాలు తయారీదారులకు మాత్రమే సరఫరా చేస్తున్నారు
- సంబంధిచిన అన్ని అనుమతులు మా వద్ద ఉన్నాయి.
- రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్



మన గళం,కర్నూలు సిటి : ఇటీవల తాము కాస్టిక్ సోడా,క్లోరోమీథేన్స్ సామర్థ్యాన్ని విస్తరించడానికి, అదనపు ఉత్పత్తులు పి.టి.ఎఫ్.ఇ తయారీకి పత్రికా ప్రకటన ఇచ్చినట్లు రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్ అన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక మౌర్యా ఇన్ హెూటల్ లోని ఆర్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమము ఈ నెల 14న జరపడానికి నిర్ణయించామన్నారు. ఈ వారం లో కొంత మంది ఈ ప్లాంట్ ప్రమాదకరమని తెలియచేస్తున్నారని, అయితే అది వాస్తవం కాదన్నారు. కాస్టిక్ సోడ తయారి సంస్థలు ఆంధ్రప్రదేశ్ లో 4, తమిళనాడు లో 4, కేరళలో 1,వివిధ రాష్ట్రాలలో 35 కంపెనీలు ఉన్నాయన్నారు. అక్కడ లేని ప్రమాదం మన కర్నూలు లో మాత్రం ఎందుకు వస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ఆందోళన చేయడం ఎంతవరకు న్యాయమని, ఎక్కడ కూడా ఈ సంస్థలు ప్రమాదకరమని చెప్పలేదన్నారు. ఆ ప్రాంతంలో పని చేసే కొంతమంది ప్రజలు, మేధావులు వచ్చి కావలని ఇక్కడి ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. ఇక్కడ తయారయ్యే క్లోరిన్ దాదాపు 130 కోట్ల మంది తాగు నీరు శుద్ధి చేయడానికి వాడుతున్నారన్నారు. నీటి శుద్ధికి క్లోరిన్ వాడకపోతే ప్రతి సంవత్సరం లక్షలమంది చనిపోయే ప్రమాదముందన్నారు. అలాగే ఇక్కడ ఉత్పత్తి అయ్యే కాస్టిక్ సోడా,హైడ్రోక్లోరిక్ ఆసిడ్ వివిధ రకాల ఔషధ మందుల తయారీ లో వాడడం జరుగుతుందన్నారు. ఈ కెమికల్స్ వాడకుండా ఏ మందులు తయారు కావన్నారు. తమ ప్రతిపాదిత విస్తరణ లో పి.టి.ఎఫ్.ఇ తయారీ లో పి.ఎఫ్.ఒ.ఎ ప్రమాదకరమని చెప్తున్నారని, తమ ప్రతిపాదిత విస్తరణ లో పి.ఎఫ్.ఒ.ఎ కెమికల్, దాని సంభందిత లవణాన్ని వాడడం లేదన్నారు. ఈ కెమికల్ ను దిగుమతి చేసుకోవడానికి, వాడడానికి ప్రభుత్వ అనుమతి లేదన్నారు. ఈ కెమికల్ ప్రభుత్వం నిషేధించబడిన జాబితాలో ఉందన్నారు. ఇలాంటి నిరసన ప్రభుత్వ అనుమతి ఉండి ఉంటే చేయాలని, ఇలాంటి దానిమీద సరైన వివరణ కోరవచ్చన్నారు. అనవసరంగా ప్రజలను భయాందోళనకు గురిచేస్తే పరిశ్రమలు ఎలా అభివృద్ధి చెందుతాయని ఆని ప్రశ్నించారు. పి.ఎఫ్.ఒ.ఎ కెమికల్, దాని సంభందిత లవణాన్ని వినియోగించడం లేదని, అనుమానం వ్యక్తపరచిన శాస్త్రవేత్తల కు,నిరూపించిన తర్వాత నే పి.టి.ఎఫ్.ఇ ఉత్పత్తి చేపడతామన్నారు. భారతదేశం లో పి.టి.ఎఫ్.ఇ తయారు చేసే 3 పరిశ్రమలు ఉన్నాయని, పి.టి.ఎఫ్.ఇ ను ఇళ్ళ లో వాడే నీటి పైప్ లైన్ల తయారీ కి ప్రపంచవ్యాప్తంగా విస్తారంగా వినియోగిస్తున్నారన్నారు. అక్కడ లేని సమస్య ఇక్కడే ఎందుకు వస్తుందని, ప్రజలు వాస్తవాలను గమనించాలని ఆయన కోరారు. ఇక్కడ తయారయ్యే కార్బన్ టెట్రాక్లోరైడ్ భారత ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి పొందిన వ్యవసాయ రసాయనాల తయారీదారులకు మాత్రమే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధిచిన అన్ని అనుమతులు తమ వద్ద ఉన్నాయని ఆయన చెప్పారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు 13.05.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (13.05.2025) మూర్తి లక్ష్మి శ్యామల మరియు వారి బృందం, పామర్రు, కృష్ణా జిల్లా వారిచే గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణేశ పంచరత్నాలు, శంకరా చంద్రశేఖరా, శివుడు తాండవం చేయునమ్మా, హిమగిరి తనయే, భో... శంభో శివశంభో, భ్రమరాంబాతల్లికి మంగళం తదితర గీతాలను మూర్తి లక్ష్మీ శ్యామల తదితరులు ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమానికి వయోలిన్ సహకారాన్ని ధూళిపాళ శ్రీనివాసశాస్త్రి, మృదంగ సహకారాన్ని రాయప్రోలు సుధాకర్ అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# నిగనిగలాడే మామిడి పండ్లు.. లోపల కాలకూట విషం..!



మనగళం : కాల్షియం కార్బైడ్ ఇది నిషేధిత పదార్థం. కానీ పండ్ల వ్యాపారులు మాత్రం 15 కిలోల మామిడికాయలు పండ్లుగా మారేందుకు కాల్షియం కార్బైడ్‌కు సంబంధించి చిన్న సాషెట్‌ను సబ్బు పెట్టెల్లో పెట్టి మగ్గిస్తున్నారు. దీంతో 3,4 రోజుల్లో జరిగే మగ్గింపు ప్రక్రియ కేవలం 1 రోజులోనే పూర్తవుతుంది. ఇదే వ్యాపారులకు దురాశను కలిగించింది. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కాల్షియం కార్బైడ్‌ను వినియోగిస్తూ కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మగ్గ పెడుతున్న గోదాంలపై సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు,జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.హైదరాబాద్ పాతబస్తీ, మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సలీమ్ నగర్, శాలి వాహన నగర్ లలో గోదాములపై దాడి చేశారు . సలీమ్ నగర్ గోదాంలో సుమారు రూ.60 వేలు.శాలివాహన నగర్ లో రూ.3.50 లక్షల విలువ గల పండ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇళ్లను గోదాంలుగా ఉపయోగిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పండ్లను మాగ పెట్టేందుకు ఎథిలైన్, కాల్షియం కార్బైడ్, కాల్షియం ఎసిటిలైడ్ వంటి కెమికల్స్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్ వాడటం వల్ల ప్రజలకు చర్మ, ఊపిరితిత్తులు.. తదితర ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. కాల్షియం కార్బైడ్ ఇది నిషేధిత పదార్థం. కానీ పండ్ల వ్యాపారులు మాత్రం 15 కిలోల మామిడికాయలు పండ్లుగా మారేందుకు కాల్షియం కార్బైడ్‌కు సంబంధించి చిన్న సాషెట్‌ను సబ్బు పెట్టెల్లో పెట్టి మగ్గిస్తున్నారు. దీంతో 3,4 రోజుల్లో జరిగే మగ్గింపు ప్రక్రియ కేవలం 1 రోజులోనే పూర్తవుతుంది. ఇదే వ్యాపారులకు దురాశను కలిగించింది.

# జుట్టుకు తిప్పలు తప్పవు..!



మనగళం : జుట్టు ఆరోగ్యం కోసం సరైన విటమిన్లు తీసుకోవడం ఎంతో అవసరం. ఇవి కేవలం శరీర శక్తికే కాదు, కుదుళ్ల బలానికి కూడా అవసరం. జుట్టు ఊడటం, పల్చబడటం వంటి సమస్యలకి విటమిన్ లోపమే కారణం. ఈ సమస్యలను నివారించేందుకు తప్పనిసరిగా కొన్ని ముఖ్యమైన పోషకాలు శరీరానికి అందాల్సిన అవసరం ఉంది. జుట్టు ఆరోగ్యం కోసం కొన్ని ముఖ్యమైన విటమిన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి శరీరానికి శక్తిని ఇచ్చే ప్రక్రియలతో పాటు జుట్టు కుదుళ్లను బలంగా ఉంచేందుకు కూడా సహాయపడతాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. పొడిబారిన జుట్టు సమస్యతో బాధపడేవారు జింక్ ఉపయోగాన్ని తప్పనిసరిగా గుర్తించాలి. జుట్టు మృదువుగా మారే ప్రక్రియలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జింక్ స్థాయి తక్కువగా ఉంటే జుట్టు బలహీనంగా మారుతుంది. అందుకే జింక్ ఉండే ఆహారాలను నిత్యం తీసుకోవడం మంచిది. విటమిన్ సి లాగే విటమిన్ ఇ కూడా జుట్టుపై ప్రభావాన్ని చూపుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను తగ్గించే శక్తి దీనిలో ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్లను రక్షిస్తుంది. దెబ్బతిన్న కుదుళ్లు మళ్లీ బలంగా మారేలా చేస్తుంది. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. విటమిన్ డి సమృద్ధిగా ఉన్నప్పుడు జుట్టు ఎదుగుదల మెరుగవుతుంది. కొన్ని అధ్యయనాలు కూడా దీన్ని సమర్థించాయి. కొత్త కుదుళ్లు తలపై ఏర్పడేందుకు ఇది సహాయపడుతుంది. రోజూ కొంత సూర్యరశ్మిని తీసుకోవడం ద్వారా శరీరానికి విటమిన్ డి అందుతుంది. జుట్టు పలచబడటం, ఊడటం లాంటి సమస్యలకు విటమిన్ లోపాలే కారణమవుతాయి. అలాంటి లోపాలను సరిదిద్దేందుకు కొన్ని సప్లిమెంట్స్ అవసరం అవుతాయి. వీటిని డాక్టర్ల సూచన మేరకు తీసుకోవడం మంచిది. ఈ సప్లిమెంట్స్ ద్వారా శరీరంలో అవసరమైన విటమిన్స్ సమతుల్యంగా చేరతాయి.జుట్టుకు మేలు చేసే విటమిన్స్ లో విటమిన్ బి7 కూడా ముఖ్యమైనది. ఇది కుదుళ్ల బలాన్ని పెంచుతుంది. జుట్టు ఎదుగుదలలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. బయోటిన్ అనే రూపంలో ఈ విటమిన్ అందుబాటులో ఉంటుంది. ఈ విటమిన్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.శరీరంలో ఐరన్ అవసరమైనంతగా పనిచేయాలంటే విటమిన్ సి ఉండాలి. ఐరన్ శోషణకు ఇది తోడ్పడుతుంది. విటమిన్ సి లోపం వల్ల ఐరన్ సమర్థవంతంగా పని చేయకపోవచ్చు. జుట్టు ఎదుగుదలకు ఇది అవసరం. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగవుతుంది. విటమిన్ సి జుట్టు కుదుళ్లను కాపాడుతుంది. బలహీనంగా ఉన్న కుదుళ్లను బలంగా మారుస్తుంది. జుట్టు పాడవకుండా చూసుకుంటుంది. జుట్టు బాగా పెరగాలంటే కుదుళ్లు బలంగా ఉండాలి. కాబట్టి విటమిన్ సి తీసుకోవడం చాలా అవసరం. ఈ విటమిన్లు సరైన మోతాదులో శరీరానికి చేరితే జుట్టు ఆరోగ్యం బాగుంటుంది. ఏ విటమిన్ తక్కువైనా జుట్టు సమస్యలు వస్తాయి. అందుకే డాక్టర్ సలహాతో సరైన ఆహారం తీసుకోవాలి. అప్పుడే జుట్టు బలంగా, పొడిబారకుండా, ఆరోగ్యంగా ఉంటుంది.

# చర్మంపై ఇలాంటి లక్షణాలు కనిస్తున్నాయా..?




మనగళం: కాలేయం మన మొత్తం శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. ప్రధానంగా కాలేయం ఆహారం, నీరు, విష పదార్థాలను ఫిల్టర్ చేయడానికి పనిచేస్తుంది. కాలేయం కొవ్వుగా మారినప్పుడు, దాని లక్షణాలు ప్రారంభంలో చాలా తేలికగా ఉంటాయి.. కొన్నిసార్లు అవి గుర్తించబడవు. వ్యాధి పెరిగే కొద్దీ, దాని లక్షణాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. చర్మంపై లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో కాలేయం (లివర్) ఒకటి.. కాలేయాన్ని శరీర నిర్వాహక అవయవం అంటారు. ఎందుకంటే.. కాలేయం మన మొత్తం శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. శరీరంలోని ప్రతి భాగానికి సంబంధించిన అవసరాలను తీరుస్తుంది. కాలేయంలో ఏదైనా ఇన్ఫెక్షన్ సంభవిస్తే, దాని ప్రభావం మొత్తం శరీరంపై కనిపిస్తుంది. ఫ్యాటీ లివర్ కూడా ఒక రకమైన లివర్ ఇన్ఫెక్షన్.. దీనిలో, అదనపు కొవ్వు కాలేయంపై పేరుకుపోతుంది. ఆల్కహాల్, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమరహిత జీవనశైలి కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి కారణాలు.. కాలేయం కొవ్వుగా మారినప్పుడు శరీరంపై ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? డయాబెటిస్, అధిక రక్తపోటు, ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్ కూడా ఫ్యాటీ లివర్ వెనుక కారణాలు.. కాలేయం కొవ్వుగా (ఫ్యాటీ లివర్) మారినప్పుడు, అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఫ్యాటీ లివర్ అనేది ఒక వ్యాధి.. ఇది అనేక ఇతర వ్యాధులకు కూడా ప్రారంభం. కాబట్టి, కాలేయం కొవ్వుగా మారిన వెంటనే దాని చికిత్స ప్రారంభించాలి. కాలేయం కొవ్వుగా మారినప్పుడు, చర్మంపై కూడా అనేక లక్షణాలు కనిపిస్తాయి. ఆ లక్షణాల ద్వారా వ్యాధి తీవ్రత నిర్ణయించబడుతుంది. చర్మంపై తీవ్రమైన లక్షణాలు కనిపిస్తే కాలేయం మరింత అనారోగ్యానికి గురవుతోందని అర్థం చేసుకోవాలి. కాలేయం మొత్తం శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. కాలేయం నిర్దిష్ట విధి ఆహారం, నీరు, విష పదార్థాలను ఫిల్టర్ చేసి తొలగించడం. కాలేయం కొవ్వుగా మారినప్పుడు, ఈ విధులు దెబ్బతింటాయి.. దీని ప్రభావం చర్మంపై కనిపిస్తుంది. కాలేయ పనితీరు తగ్గినప్పుడు, చర్మంపై దురదతో కూడిన దద్దుర్లు కనిపిస్తాయి. దీనితో పాటు, చర్మంపై మచ్చల వంటి దద్దుర్లు కనిపిస్తాయి. ముఖంపై నల్లటి మచ్చలు లేదా ఎరుపుతో పాటు, కళ్ళ కింద నల్లటి వలయాలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

# కోహ్లీ రిటైర్మెంట్ పై ఎమోషనల్ అయిన మియాన్ భాయ్!



మనగళం : విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్‌కు మహ్మద్ సిరాజ్ ఇచ్చిన భావోద్వేగ నివాళి హృదయాలను తాకింది. "నా సూపర్ హీరోకి..." అంటూ ప్రారంభమైన అతని పోస్ట్, కోహ్లీతో ఉన్న బంధాన్ని ప్రతిబింబించింది. కోహ్లీ ఆటలోనే కాదు, జీవితంలోనూ తనకు మార్గదర్శకుడిగా ఉన్నారని సిరాజ్ తెలిపాడు. కోహ్లీ ప్రేరణ మరెన్నో తరాల క్రికెటర్లలో జీవించనుంది. భారత క్రికెట్‌కు ఒక శకం ముగిసింది. విరాట్ కోహ్లీ తన అద్భుతమైన టెస్ట్ కెరీర్‌కు వీడ్కోలు పలికిన క్షణం, క్రికెట్ ప్రపంచం మొత్తం అతనికి ధన్యవాదాలు తెలిపింది. కానీ ఈ నివాళులన్నింటిలో ప్రత్యేకంగా నిలిచినది భారత స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్ పోస్ట్. "నా సూపర్ హీరోకి" అంటూ మొదలైన అతని మాటలు అభిమానులను కన్నీటి పర్యంతం చేశాయి. ఇది కేవలం సామాజిక మాధ్యమాలలో పోస్టు కాదు, అది ఒక జీవితాన్ని మార్చిన వ్యక్తికి తమ్ముడు ఇచ్చిన హృదయపూర్వక సెల్యూట్. సిరాజ్ కోహ్లీని గురువు అనే పదంతో కాకుండా, "సూపర్ హీరో" అనే సూటి పదంతో గుర్తించడం, ఆ ఇద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని చెబుతుంది. కోహ్లీ సిరాజ్‌కి కేవలం సీనియర్ ఆటగాడు కాదు, అతని ప్రేరణ, ఆదరణ ఇచ్చే అన్నయ్య. విరాట్ కోహ్లీ టెస్ట్ కెరీర్‌ను సిరాజ్ "అద్భుతమైన కెరీర్"గా అభివర్ణించాడు. 123 టెస్టుల్లో 9230 పరుగులు, 30 సెంచరీలు, కెప్టెన్‌గా 40 విజయాలు సాధించడమే కాకుండా, కోహ్లీ తనకంటే తక్కువ అనుభవం ఉన్న ఆటగాళ్లకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడు. అయితే సిరాజ్ తన నివాళిలో గణాంకాల కంటే ఎక్కువగా 'వారసత్వాన్ని' ప్రస్తావించాడు. కోహ్లీ తన మానసిక బలంతో, ఫిట్‌నెస్‌తో, అంకితభావంతో భారత క్రికెట్‌ను ఒక కొత్త దిశగా నడిపించాడని ఆయన అన్నారు. కోహ్లీ డ్రెస్సింగ్‌రూమ్‌లో లేకపోవడం ఒక శూన్యాన్ని సృష్టిస్తుందని, అది ఎప్పటికీ భర్తీ అయ్యే పరిస్థితి కాదని చెప్పడం సిరాజ్‌కు అతనంటే ఎంతగా ఇష్టమో సూచిస్తుంది. "ఎల్లప్పుడూ నాతో ఉన్నందుకు ధన్యవాదాలు, భయ్యా" అంటూ తన భావోద్వేగాన్ని పంచుకున్నాడు.విరాట్ టెస్ట్ వారసత్వం కేవలం పరుగులు లేదా సెంచరీల విషయంలో కాకుండా, అతను ఆటపై చూపిన ప్యాషన్, నైతికత, భారత జట్టులోని స్థాయిని ఎత్తిపోతల చేసిన మార్గదర్శకతలో ఉంది. అతను టెస్ట్ ఫార్మాట్‌ను ప్రేమించాడు, గౌరవించాడు, శాసించాడు. అతను ఆసీస్‌లో భారత్‌కు తొలి టెస్ట్ సిరీస్ గెలిపించిన నాయకుడు. అతని ఫిట్‌నెస్ సంస్కృతిని టీమ్‌లో నాటిన నాయకుడు. ఆటను ఒక అత్యున్నత స్థాయిలో తీసుకెళ్లిన ప్రయాణికుడు. ఈ క్రమంలో, మహమ్మద్ సిరాజ్ తరఫున వచ్చిన ఈ "సూపర్ హీరో"కు నివాళి ఒక తమ్ముడు తన అన్నకి చెప్పిన ఎమోషనల్ వ్యాఖ్య. కోహ్లీ టెస్ట్ నుంచి తప్పుకున్నా, అతని ప్రభావం ఆటలో నిరంతరం ఉండబోతుంది. మరెన్నో తరం క్రికెటర్లకు, అభిమానులకు, అతను 'సూపర్ హీరో'గానే నిలిచిపోతాడు.

## కోహ్లీకి వెల్లువెత్తిన అభినందనలు..



మనగళం : టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీకి క్రీడా ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. క్రికెట్ దిగ్గజం సచిన్‌తో సహా పలువురు మాజీ క్రికెటర్లు, ప్రస్తుత ఆటగాళ్లు కోహ్లీ సేవలను కొనియాడారు. అతనిలాంటి క్రికెటర్ చాలా అరుదుగా లభిస్తాడని సచిన్ పేర్కొన్నాడు. యువ క్రికెటర్లు తమ కలలను సాకారం చేసుకునేలా కోహ్లీ వారసత్వాన్ని నిర్మించాడని ప్రశంసించాడు. భారత క్రికెట్‌పై చెరగని ముద్ర వేశాడని కొనియాడాడు. వీరేంద్ర సెహ్వాగ్, యువరాజ్ సింగ్, గౌతం గంభీర్, ద్రవిడ్, లక్ష్మణ్, కైఫ్, జహీర్ ఖాన్, హర్భజన్ తదితరులు సయితం కోహ్లీని ప్రశసంలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా కోహ్లీ సతీమణి అనుష్క శర్మ పెట్టిన ఎమోషనల్ పోస్టు వైరల్‌గా మారింది. అనుష్క తన భర్త కోహ్లీ గురించి భావోద్వేగ పోస్టును షేర్ చేసింది. అంద రూ రికార్డుల, మైలురాళ్ల గురించే మాట్లాడవచ్చు. నాకు మాత్రం నువ్వు దాచుకున్న కన్నీళ్లు.. ఎవరికి తెలియకుండా నీతో ను వ్వు చేసిన యుద్ధలు చిరకాలం గుర్తుండిపోతాయి. టెస్టు క్రికెట్‌పై నీకు న్న ప్రేమ, అంకిత భావాన్ని ఎప్పటికీ మరచిపోలేను. ప్రతి టెస్టు సిరీస్ తర్వాత నువ్వు ఎంతో గొప్పగా తిరిగి వచ్చేవాడివి. నువ్వు ఎదిగిన వి ధానాన్ని పక్కన ఉండి చూడడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తానని అనుష్క పేర్కొంది. ప్రతి ఆటగాడి కెరీర్‌లో ఏదో ఒకరోజు రిటైర్మెంట్ ఉంటుందని, నీవు టెస్టుల నుంచి రిటైర్ అవుతావని తెలు సు. ఆటలో నీవు సాధించనిది ఏదీ లేదని, టెస్టులకు గుడ్‌బై చెప్పేందుకు ఇదే మంచి సమయమని నీవు భావించి తీసుకున్న నిర్ణయాన్ని భార్యగా తాను గౌరవిస్తానని అనుష్క తన పోస్టులో తెలిపింది.

## రోహిత్ - విరాట్ స్థానాలను భర్తీ చేసేదెవరు?



మనగళం : దశాబ్దానికిపైగా టెస్ట్ క్రికెట్‌ను ఏలిన రోహిత్ – విరాట్.. ఆ ఫార్మాట్‌కి వీడ్కోలు పలికారు. దిగ్గజ ద్వయం రిటైర్మెంట్‌తో వాళ్ల స్థానాలను ఏ ప్లేయర్లతో భర్తీ చేయబోతున్నారు? ఇంగ్లండ్ సిరీస్‌లో వాళ్ల ఏ మేర రాణిస్తారు? ఇప్పుడిదే టాపిక్ స్పోర్ట్స్ సర్కిల్స్‌ని ఊపేస్తోంది. ఒకరు హిట్ మ్యాన్.. మరొకరు రన్‌మెషిన్.. వీరకొట్టుడు.. నాటుకొట్టుడు.. దంచికొట్టుడుకి కేరాఫ్ అడ్రస్.. వీళ్లిద్దరూ ఆడుతుంటే అభిమానికి పండుగే.. అయితే.. ఉన్నట్టుండి రోజుల వ్యవధిలో ఇద్దరూ లాంగ్ ఫార్మాట్‌కి వీడ్కోలు పలికారు. ఈ అనూహ్య నిర్ణయం క్రికెట్ లవర్స్‌ని డిసప్పాయింట్ చేసింది. దశాబ్దకాలంగా టీమిండియాకు మూలస్థంభాలుగా నిలిచారు రోహిత్, విరాట్. గతేడాది టీ20 ప్రపంచకప్ సాధించాక.. ముందుగా కోహ్లీ ఆ తర్వాత రోహిత్ పొట్టి ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ప్రకటించారు. టెస్ట్ క్రికెట్ విషయంలోనూ వీళ్లిద్దరూ దాదాపు ఒకే సమయంలో వీడ్కోలు పలికారు. అయితే వీళ్లిద్దరి విషయంలో బీసీసీఐ భిన్నంగా ప్రవర్తించిందనే ఆరోపణలు వస్తున్నాయి.

గత కొంతకాలంగా టెస్ట్ ఫార్మాట్‌లో విఫలమవుతున్న రోహిత్ .. ఈనెల 7న సెలక్టర్లతో సమావేశమయ్యాడు. ఆ తర్వాత హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఘోరంగా విఫలమైన రోహిత్.. ఐదో టెస్ట్‌లో స్వయంగా తప్పుకున్నాడు. ఇక భవిష్యత్ ప్రణాళికలో రోహిత్ లేదని బోర్డ్ చెప్పడంతో.. టెస్ట్ ఫార్మాట్ నుంచి తప్పుకున్నాడు. రోహిత్ తర్వాత కోహ్లీ కూడా తన వీడ్కోలు నిర్ణయాన్ని ప్రకటించాడు. దీంతో డెసిషన్ వెనక్కి తీసుకోవాలని బీసీసీఐ ఒత్తిడి చేసిందని తెలుస్తోంది. కానీ కోహ్లీ మాత్రం ససేమిరా అన్నాడట. ఇద్దరు స్టార్ ప్లేయర్ల విషయంలో బీసీసీఐ భిన్నంగా ప్రవర్తించిందన్న ఆరోపణలు మిన్నంటుతున్నాయి. దిగ్గజాల టెస్ట్ కెరీర్ ఒకే నెలలో ముగియడంతో భారత అభిమానులు నిరాశలో మునిగిపోయారు. వచ్చే నెల 20 నుంచి ఇంగ్లండ్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభంకానుంది. ఆ సిరీస్‌లో ఈ ద్వయం లేని లోటు ఏ ఆటగాళ్లతో భర్తీ చేస్తారనే చర్చ మొదలైంది. ఈ రేసులో పలువురు యంగ్‌స్టర్లు కనిపిస్తున్నారు. రెడ్‌బాల్ క్రికెట్‌లో సర్ఫరాజ్ అసాధారణ ప్రతిభ కనబరుస్తున్నాడు. మిడిల్ ఆర్డర్‌ను బలోపేతం చేయడానికి సర్ఫరాజ్ మంచి పోటీ ఇవ్వగలడు. ఇక జట్టు అవసరాల దృష్ట్యా కేఎల్ రాహుల్ ఏ స్థానంలోనైనా ఆడుతూ రాణిస్తున్నాడు. కొన్నిసార్లు ఓపెనర్‌గా మరికొన్నిసార్లు మిడిల్ ఆర్డర్‌లో.. ఇంకొన్ని సార్లు లోయర్ ఆర్డర్‌లో అదరగొడుతున్నాడు. కోహ్లీ రిటైర్మెంట్‌తో 4వ ప్లేస్‌లో ఆడటం దాదాపు ఖాయం కావొచ్చు. విరాట్ ప్లేస్‌ని శ్రేయస్ అయ్యర్‌తో భర్తీ చేస్తారనే టాక్ కూడా బాగా వినిపిస్తోంది. సాయి సుదర్శన్ ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్నాడు.

# డబ్ల్యూటీసీ ఫైనల్‌కు తుది టీమ్‌ను ప్రకటించిన కంగారులు!




మనగళం : ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్, వెస్టిండీస్ టూర్‌ల కోసం అనుభవజ్ఞులూ, యువతతో కూడిన తుది జట్టును ప్రకటించింది. కామెరాన్ గ్రీన్ తిరిగి రావడం, సామ్ కాన్స్టాస్ ఓపెనర్‌గా ఎంపిక కావడం విశేషం. బౌలింగ్ విభాగంలో స్కాట్ బోలాండ్‌తో పాటు స్టార్క్, కమ్మిన్స్, హేజిల్‌వుడ్ లు ఉన్నారు. జట్టు బలమైనదిగా ఉండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో పాటూ, వెస్టిండీస్ పర్యటన కోసం 16 మంది సభ్యులతో కూడిన బలమైన, అనుభవం కలిగిన జట్టును ప్రకటించింది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఈ జట్టులో అనేక ప్రధాన ఆటగాళ్లతో పాటు కొత్త అవకాశాలు అందుకున్న ఆటగాళ్లకు కూడా చోటు కల్పించారు. ముఖ్యంగా, వెన్ను శస్త్రచికిత్స అనంతరం తిరిగి వచ్చిన ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ పునరాగమనం ఆస్ట్రేలియా జట్టుకు బలాన్ని చేకూర్చింది. అతని తిరిగివచ్చే అంశం టెస్ట్ క్రికెట్లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండ్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అలాగే, దేశీయ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శనలతో ఆకట్టుకున్న బ్యూ వెబ్‌స్టర్‌కు ఎంపిక జరగడం గమనార్హం.బ్యాటింగ్ విభాగంలో, టాప్ ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, మార్నస్ లాబుస్చాగ్నే, ఉస్మాన్ ఖవాజా లాంటి అనుభవజ్ఞులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్ లు ఎంపికయ్యారు. స్పిన్ విభాగంలో నాథన్ లియాన్, మాథ్యూ కుహ్నెమాన్ కీలక పాత్ర పోషించనున్నారు. ఇక ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్ బోలాండ్‌ల బృందం నాయకత్వం వహించనుంది. ఇది ప్రత్యర్థి జట్లకు గట్టి పోటీని అందించే బౌలింగ్ దళంగా మారుతుంది. ఒక ఆశ్చర్యకరమైన ఎంపికగా సామ్ కాన్స్టాస్‌ను ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా జట్టులో చేర్చారు. భారత్‌తో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అతను చూపించిన ప్రతిభ జట్టు సెలెక్షన్‌లో కీలకంగా మారింది. మరోవైపు, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 48 మ్యాచ్‌ల్లో 177 వికెట్లు తీసిన బ్రెండన్ డాగెట్ ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపికయ్యాడు. అతనికి ఇది అంతర్జాతీయ స్థాయిలో మరో అవకాశంగా మారవచ్చు. ఈ జట్టు లార్డ్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగనున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తుదికి, ఆ తర్వాతి వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌కు మార్పులు లేకుండానే ఎంపిక చేయబడింది. ఈ నిర్ణయం జట్టులో స్థిరత్వాన్ని కల్పించే ప్రయత్నంగా భావించవచ్చు. ఆసక్తికరంగా, జట్టులో అనుభవం, యువ శక్తికి సమతుల్యత ఉండేలా సెలెక్షన్ జరగడం, ఆస్ట్రేలియా క్రికెట్ దృష్టిని భవిష్యత్తుపై సారించడం స్పష్టమవుతోంది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310